మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం - 28 - సెప్టెంబర్ - 2024 : పేజీలు 8

## సీఎం చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళనకు జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో పూజలు నిర్వహించండి

✦ మాజీ మంత్రి, వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్



**శ్రీ సత్యసాయి జిల్లా సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** సీఎం చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన కు చేసేందుకు మన మాజీ సీఎం వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో పూజలు నిర్వహించాలని మాజీ మంత్రి ,వైస్సార్సీపీ జిల్లా అధ్య క్షురాలు ఉషాశ్రీచరణ్ శ్రీ సత్య సాయి జిల్లాలోని నియో జకవర్గ సమన్వయకర్తలకు,నాయకులకు ,కార్యకర్తలకు వైసిపి కుటుంబ సభ్యు లందరికీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉషాశ్రీచరణ్

మిగతా 2లో

# పర్యాటక రంగంలో జిల్లా అభివృద్ధి దిశగా కృషి చేద్దాం



✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
✦ పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తాం
✦ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
✦ నేషనల్ పార్కుకు పూర్వవైభవం తెస్తాం
✦ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
✦ శిల్పారామంలో ఘనంగా పర్యాటక దినోత్సవం



*పర్యాటక రంగంలో జిల్లా అభివృద్ధి దిశగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురం నగర శివారులోని శిల్పారామంలో పర్యాటక దినోత్సవం - 2024 పురస్కరించుకొని ఇంద్రప్రస్థ కళ్యాణ మండపంలో జిల్లా పర్యాటక శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, తదితరులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రపంచంలో పర్యాటక రంగంవైపు అన్ని దేశాల వారు, రాష్ట్రాల వారు చూస్తున్నారని, ప్రకృతి ఇచ్చిన వరమని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద, మన అందరి మీద కూడా ఉందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో హరిత హెూటల్స్, టూరిజం రెస్టారెంట్స్ దీనస్థితికి చేరాయన్నారు.*

**అనంతపురం, సెప్టెంబర్ 27 మనం న్యూస్ ప్రతినిధి :** ఈ ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్దపీట వేసి ముందుకు తీసుకువెళ్లే దిశగా అడుగులు వేస్తుందన్నారు. అనంతపురం జిల్లాలో ప్రకృతి సంపద, వాతావరణం, పర్యాటక రంగానికి అనుకూలంగా ఉందన్నారు. జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో దేవాలయాలు, చెరువులను నిర్మించి ఈ ప్రాంతాలను సస్యశ్యామలం చేశారన్నారు. వాటిని గుర్తు చేసుకుంటూ మనం ముందుకెళ్లాలన్నారు. గత వైభవం, వాటి చరిత్రను తెలుసుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు.వీటిని పర్యాటక రంగం ద్వారా భావితరాలకు తెలిసే విధంగా చూడాలన్నారు.తద్వారా ఆదాయ వనరులు సమకూరుతాయని తెలిపారు. ఇలాంటి వాటిపై స్కూలు, కాలేజీలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ శిల్పారామాన్ని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో అభివృద్ధి చేసుకునే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా శిల్పారామంకు గత వైభవం తీసుకురావాలన్నారు. శిల్పారామంలో వాటర్ ఫౌంటెన్, మినీ జూ పార్క్ నిర్మాణం, బోటింగ్, పార్కును టూరిజం స్పాట్ గా ఏర్పాటు చేసే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులను ఆహ్వానించే విధంగా ఆర్థికంగా ఎదుగుటకు అవకాశం ఉంటుందన్నారు. అటువంటి రోడ్ మ్యాప్ రూట్ మ్యాప్ తయారు చేసే విధంగా చూడాలన్నారు. అవసరమైతే ఎంపీ గ్రాంట్స్ నుండి నిధులు కేటాయించడానికి సిద్ధంగాఉన్నామన్నారు.వీటికినివేదికలు తయారుచేసి పంపాల న్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో లేపాక్షి, పుట్టపర్తి, పెనుగొండ ఉండేవని, జిల్లా పునర్విభజన జరిగిన తర్వాత జిల్లాకు నేషనల్ పార్కు, శిల్పారామంలు ఒక వరంగా నిలిచాయన్నారు. జిల్లాలో పామిడి వద్ద అనంత గజ గరుడ లక్ష్మీనారాయణ దేవాలయం ఉందని, ఆ దేవాలయంలో శేష శిల్పకళ అద్భుతంగా ఉంద న్నారు.కానీ అనంతపురంజిల్లావాళ్లకే

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు గ్రహీతకు సన్మానం



**అనంతపురం, సెప్టెంబర్ 27, మనంన్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సనపలో పని చేస్తున్న కె.మదన్ మోహన్ ఎస్ ఎ స్పెషల్ ఎడ్యుకేషన్ అవార్డు అందుకున్న సంధర్భంగా వారికి శుక్రవారం సనప పాఠశాల ప్రధనోపాధ్యాయులుఆర్.సుధ, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. అవార్డు గ్రహీత స్నేహ సీలి, సామాజిక సేవ, దయాగుణం, పేద పిల్లలకు సేవా కార్యక్రమాలు, పాఠశాలలో ఆంగ్లము మీద ప్రత్యేక శిక్షణ, రిసోర్స్ పర్సన్‌గా ఉపాధ్యాయులకు శిక్షణ మొదలగు ఆనేక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ఉపాధ్యాయ వృత్తిని కొన సాగిస్తున్నారు. వాటిని గుర్తించి జిల్లా విద్యాశాఖ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేయటం జరిగినది. అవార్డు గ్రహీత మదన్ మోహన్ మాట్లాడుతూ.. ఒక మీదట ఇంకా పిల్లలకు మంచి విద్యను అందిస్తామన్నారు. పాఠశాల,ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులుశ్రీమతి అనూరాధ, ఎన్.రమణారెడ్డి, లలిత, చంద్రకళ, ప్రభాకర్, మురళీ,రామమోహన్, జి.నాగరాజు, కవిత,శ్రీమతిహరిత, అరుణకుమారి, రాజేశ్వరి, మహేంద్ర నాథ్ రెడ్డి నాన్ టీచింగ్‌సిబ్బంది ఆచారి పాల్గొన్నారు.

## తప్పిపోయిన ఆరేళ్ల బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన అనంత పోలీసులు

**అభినందించిన జిల్లా ఎస్.పి.జగదీష్**

**అనంతపురం సెప్టెంబర్ 27 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం మొదటి రోడ్డు శివాలయం సమీపంలో నవీన్, సౌమ్య దంపతులు నివాసముంటున్నారు. సౌమ్య స్థానిక రుద్రంపేటలో ఉన్న తన పుట్టింటికి వెళ్లింది. తల్లి దగ్గరకు వెళ్లిన తన్వి (06)శుక్రవారం సాయంత్రం స్థానిక రుద్రంపేటలోని శ్రీ చైతన్య స్కూల్ సమీపంలో ఆడుకుంటూ తప్పిపోయింది. అర్ధగంటయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో బాలిక తల్లిదండ్రులు ఆందోళన చెందారు. రుద్రంపేట కూడలిలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న నాల్గవ పట్టణ ఎస్సై రాంప్రసాద్ కు విషయాన్ని తెలియజేశారు. ప్రాథమికంగా ఆ పరిసరాలలో పోలీసులు విచారించారు.బాలిక తప్పిపోయిన ప్రాంతంలో సైకిల్ తొక్కుతున్న మరొక బాలుడు ఆమె వెంట వెళ్లినట్లు తేలింది. ఒక్కసారిగా

మిగతా 2లో



## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు



✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ✦ జిల్లా ఎస్. పి.జగదీష్
✦ బ్లాక్ స్పాట్‌లను పర్యవేక్షించి జాగ్రత్తలు తీసుకుంటాం

**అనంతపురం, సెప్టెంబర్ 27 మనం న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లోజిల్లాస్థాయిక్లయిమ్ సెటిల్మెంట్, రోడ్ సేఫ్టీ కమిటీల సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 37 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందన్నారు. ఈ 37బ్లాక్ స్పాట్ లలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గిం చాలన్నారు. బ్లాక్ స్పాట్లలో లైటింగ్, బోర్డ్, సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంకను ఎక్కడైనా చేయవలసిన అవసరముంటే ప్రతి పాదనలు పంపించాలన్నారు. ప్రమా దాలు జరిగే చోట ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్న

మిగతా 2లో

# మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం



**ఆమడగూరు సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** అమడగూరు మండలంలోని కొలిమిరాళ్ల పల్లి లేఅవుట్ లబ్ధిదారులు అనగా ఇల్లు మంజూరు చేయబడి పూర్తి చేయని వారు మరియు సొంత స్థలం ఉండి ప్రభుత్వ ఇల్లు కేటాయిం చబడిన లబ్ధిదారులు రేపు అనగా 28/9/2024 శనివారం నాడు అమడ గూరు లే అవుట్ నందు ఉదయం 10 గంటలకు జరగబోయే మన ఇల్లు మన గౌరవం సమావేశానికి గృహ నిర్మాణ లబ్ధిదారులు అందరూ హాజరై మీకు ఏమైనా సందేహాలు ఉంటే మండల అభివృద్ధి అధికారి, మండల రెవెన్యూ అధికారి ,మండల స్థాయి అధికారులు, హౌసింగ్ సిబ్బంది సచివాల య సిబ్బంది మరియు ప్రజా ప్రతినిధులు హాజరగు ఈ సమావేశమునకు మీరు తప్పకుండా హాజరై మీ సమస్యలు తెలియజేయవలసిందిగా తెలుపబడినది మరీ ముఖ్యంగా గతంలో మంజూరై పూర్తి కాని ఇళ్లకు బిల్లులు మంజూరు కాబడవు అన్న ఒక అపో హతో చాలామంది లబ్ధిదారులు ఇప్పటివరకు నిర్మాణాలు పూర్తి చేయలేదు. కావున అటువంటి లబ్ధిదారులు అందరూ తప్పకుండా సమా వేశ మునకు హాజరై హౌసింగ్ సిబ్బంది వారి ద్వారా మీ సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలియజేయడమైనది.

# ధర్మవరం ఆర్డీవోగా మహేష్

**ధర్మవరం సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** ధర్మవరం ఆర్డీవోగా ఏ. మహేష్ నియమితులయ్యారు. ప్రస్తుత ఆర్డీవో ఎం. వెంకట శివరామిరెడ్డి ఫిబ్రవరి 5న ఎన్నికల విధులలో భాగంగా ధర్మవరం ఆర్డీవోగా నియమితులు కావడం జరిగింది. ఆయనను మంగళగిరి సచివాలయ కార్యాలయంలో రిపోర్టు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.కాగా ధర్మవరం ఆర్డీవోగా నియమితులైన ఏ. మహేష్ అడిషనల్ కమిషనర్‌గా విజయవాడలో విధులు నిర్వర్తిస్తూ ధర్మవరానికి బదిలీ కావడం జరిగింది.. మరో రెండు రోజుల్లో నూతన ఆర్.డీ.ఓ మహేష్ పదవీ బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.

# గాయపడ్డ బీజేపీ కార్యకర్త ప్రతాపరెడ్డిని పరామర్శించిన రాష్ట్ర మంత్రి సత్యకుమార్



**ధర్మవరం సెప్టెంబర్ 27 మనంన్యూస్** : ధర్మవరం సబ్ జైల్ వద్ద గత సోమవారం జరిగిన ఘటనలో గాయపడిన బీజేపీ కార్యకర్త ప్రతాప రెడ్డిని శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పరామర్శించారు. వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సబ్ జైలులో ఉన్న తన అనుచరులను పరామర్శించడానికి వచ్చిన సందర్భంలో వైసిపి.. బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ తలెత్తడం విధితమే. కేతిరెడ్డి కారు డ్రైవర్ రామాంజి తన వాహనంతో బిజెపి కార్యకర్త ప్రతాప్ రెడ్డిని ఉద్దేశ్యంగా కారుతో డీ కొనడంతో అతడు ఎగిరి డివైడర్ పై పడి గాయపడడం జరిగింది. కాగా మంత్రి సత్యకుమార్ గాయపడిన ప్రతాప్ రెడ్డి ఇంటికి వెళ్లి అతడిని పరామర్శించారు. అతడి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# మడకశిరలో విద్యార్థుల ర్యాలీ

**మడకశిర, సెప్టెంబర్ 27,మనంన్యూస్:** జాతీయ విద్య విధానం వద్దు, రాష్ట్ర విద్యావిధానం ముద్దు అంటూ మడకశిర పట్టణంలో శుక్రవారం విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ఐసా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్బంధంగా రాష్ట్రాలపై నూతన జాతీయ విద్యా విధానాన్ని రుద్దడం, వాటిని అడ్డుకోవడానికి ఐసా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉద్య మాలకు సిద్ధమవుతుందని రాష్ట్ర, జిల్ల అధ్యక్షులు వేమన, శివకుమార్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఐసా నాయకులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళనకు జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో పూజలు నిర్వహించండి

మాట్లాడుతూ తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామివైభవాన్ని,టీటీడీపేరుప్రఖ్యాతులను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడి, జంతు వుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్ర బాబు తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు, చంద్రబాబు నాయుడు పాపాన్ని ప్రక్షాళన చేసేం దుకు మన మాజీ సీఎం వైయస్‌జగన్మోహన్‌రెడ్డిఆదేశాలమేరకు మీ నియోజకవర్గ పరిధిలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ శ్రేణులందరూ పాల్గొనాలని తెలిపారు.

# తప్పిపోయిన ఆరేళ్ల బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన అనంత పోలీసులు

పోలీసులు ఉలిక్కిపడ్డారు.ఈ సమాచారాన్ని వెంటనే జిల్లా ఎస్పీ పి.జగదీష్ కు అందించారు. తక్షణమే నగరంలోని అన్ని పోలీసు స్టేషన్లను, బ్లూ కోల్ట్స్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రత్యేక పోలీసు బృందాలను సైతం రంగం లోకి దింపి గాలింపు చర్యలు చేపట్టారు. రుద్రంపేట, రాంనగర్ ప్రాంతాలలో ఇళ్లిల్లు జల్లెడపట్టారు. గంటన్నర తర్వాత ఎట్టకేలకు రుద్రంపేట ప్రాంతంలోని ఓ ఇంట్లో బాలిక ఉండటాన్ని గమనించి చిన్నారిని పట్టుకున్నారు.బాలిక తప్పిపోయినప్పుడు సైకిల్ పై తిరిగిన బాలుడు కూడా తన్వి చదివే స్కూలు లోనే చదువుతున్నాడు. అతడు చిన్న పిల్లాడు కావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. సరదాగా ఆడుకుంటూ వెళ్లి ఇంటికి తిరిగి రాలేని స్థితిలో బాలిక తప్పిపోయినట్లు పోలీసులు తెలుసుకుని చిన్నారిని ఆ తల్లిదండ్రులకు అప్పగించారు. వెంటనే బాలికను అప్పగించడంతో బాలిక తల్లిదండ్రులు హర్షంవ్యక్తంచేస్తూపోలీసులకుకృతజ్ఞతలుతెలియజేశారు. చిన్నారిని సురక్షితం గా అప్పగించిన అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు కనుమూరి సాయినాథ్, రాజేంద్రనాథ్ యాదవ్ , శ్రీకాంత్, సబ్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, పోలీసుబృందాలనుఈసందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థలవారు ప్రతివారం ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. రోడ్డు భద్రతపై స్లోగన్స్ ప్రదర్శించాలన్నారు. నగరంలో 40 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయు కార్యక్రమం పూర్తి చేయాలన్నారు.దాని ఫీడ్ పోలీస్, జిల్లా కంట్రోల్ రూమ్ లోకి రావాలన్నారు. నగరంలోని తపోవనం, సాక్షి ఆఫీస్ రూట్, కళ్యాణదుర్గం రోడ్ లో లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేషనల్ హైవే హెల్ప్ లైన్ (ఎమర్జెన్సీ ) నెంబర్ 1033 పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జాతీయ రహదారులపై ఎక్కువ ప్రమాదాలు జరుగు తున్నాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ నేషనల్ హైవే అధికారులు ఆర్.అండ్.బి. అధికారులతో కలిసి బ్లాక్ స్పాట్లను పర్యవేక్షిం చడం జరుగుతుందని, ఆ ప్రదేశాలలో తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో డిటిసి వీర్రాజు, అనంత పురం డీఎస్పీ శ్రీనివాస్ , ట్రాఫిక్ సిఐ రఘు ప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్.ఎం. సుమంత్,జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంక టేశ్వరరావు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.



# పర్యాటక రంగంలో జిల్లా అభివృద్ధి దిశగా కృషి చేద్దాం

ఈ విశిష్టత గురించి తెలియదన్నారు.ఇలాంటి దేవాలయాలను పర్యాటక రంగస్థలంగా తెలియ జేయడానికి అవకాశం ఉందన్నారు. జిల్లా టూరి జం కౌన్సిల్‌లో ఈ మధ్యకాలంలో సమావేశం నిర్వహించడంజరిగిందన్నారు.హెరిటేజ్ సర్క్యూట్స్ ను ఏ విధంగా ఏర్పాటు చేయాలని సలహాలు సూచనలు తీసుకొని చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. పార్లమెంటు సభ్యులు చెప్పినట్లు పెన్న అహోబిలం, నెట్టికంటి ఆంజనేయ స్వామి ప్రాంతాలలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో రాకపోకలు నిర్వహించే ప్రాంతంలో బస్సు షెల్టర్ ల ఏర్పాటు ఎంపీ నిధుల నుండి కేటాయించే విధంగా నివేదికలు తయారు చేసి పంపాలని చెప్పారు. జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి జిల్లాలోని ప్రజలు పర్యటించే విధంగా చూడాలని అన్నారు.జిల్లాలో దులీప్ ట్రోఫీ నిర్వహించడం జరిగిందని,క్రికెట్‌లో అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన క్రీడాకారులు,సెలెక్టర్స్ పాల్గొనడం జరిగిందన్నారు. దీని ద్వారా పర్యాటక గుర్తింపు లభించిందని తెలిపారు. అనంతపురం పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు సలహాలు,సూచనల మేరకు పర్యాటక రంగాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో



సంబంధిత శాఖలతో చర్చించి జిల్లాని పర్యాటక రంగంలో అభివృద్ధి దిశగా తీసుకెళ్తామ న్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు నేషనల్ పార్క్ అద్భుతంగా ఉండేదని, ఇది ఒక పర్యాటక ప్రాంతంగా ఉండేద న్నారు. కానీ గత ప్రభుత్వం కాలంలో దీనిని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కనీసం మొక్కలను బ్రతికించే పరిస్థితి కూడా ఇక్కడ లేదన్నారు.

నేషనల్ పార్కుకు కచ్చితంగా పూర్వ వైభవం తెస్తామన్నారు.ఇప్పటికే రు.10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఆయన వివరించారు. మరోవైపు అనంతపురం చెరువు కట్టను ఒక ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. నగరవాసులకు ఆహ్లాదకరప్రాంతంగా మారుస్తామన్నారు. ఇప్పటికే కలెక్టర్ దృష్టికి అన్ని అంశాలు తీసుకెళ్లడం జరిగిందని త్వరలోనే ఇందుకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా టూరిజం శాఖ వారి హెరిటేజ్ టూరిజం సర్క్యూట్, ప్రపంచ పర్యాటక దినోత్సవం -2024 పోస్టర్లను ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.వ్యక్తిత్వ, క్విజ్,వ్యాస రచన,పోటీల లో గెలుపొందిన వారికి ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ లు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అనంతపురంఅసిస్టెంట్‌కలెక్టర్ బి.వినూత్న, ఐసిడి ఎస్ పిడి శ్రీదేవి, డివిఈఓ వెంకటరమణ నాయక్, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, అనంతపురం రూరల్ తహసిల్దార్ హరిబాబు పర్యాటక శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర విజన్-2047 నిర్వహించిన తెలుగుదేశం పార్టీనాయకులు





**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 27 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపాలిటీ నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో స్వర్ణాంధ్ర విజన్ వార్డ్ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొలిమి షామీర్ భాష తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ వార్డు మెంబర్లు డిష్ ప్రభాకర్, 21 వ వార్డు ఇన్చార్జ్ కటిక హనుమంతరావు మున్సిపాలిటీ మేనేజర్ అశ్వతనారాయణ అధ్యక్షత వహించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్న నాయ కుడిగా భవిష్యత్ తరాలకు మంచి జరిగే ఉద్దేశంతో నాయకులు ప్రజల్లో ఉండే విధంగా ప్రతి ఒక్కకార్యక్రమం నిర్వహిస్తారని అదేవిధంగానే నిన్నటి రోజు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఈరోజు స్వర్ణాంధ్ర విజన్ కార్యక్రమం ఏర్పాటు చేశారని ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవడంలోనూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమే చేయగలదని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ వార్డు మెంబర్లు డిష్‌ప్రభాకర్‌రమేష్, మునీర్ ఖాన్ అన్వర్ భాష,నాయకులు రామాంజనేయులు పూల వెంకటేశులు

# అపన్న హస్తం కోసం భవన కార్మికుడు ఎదురుచూపు

- జీవచ్ఛవంలా మంచాన పడి ఉన్న భార్య ను చూసి తల్లఢిల్లు తున్న భర్త - ఆర్థిక సహాయం అందించాలని బడుగు జీవుని ఆక్రందనా...! వేడుకోలు





**గోరంట్ల సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** దరిద్రం వెంటాడుతున్నప్పుడు...ఎంతటి కోటీశ్వరుడైన, ఎంతటి ఆరోగ్యవంతుడైన అష్ట కష్టాలు పడాల్సిందే....? విధిరాతను ఎవరు తప్పించలేరు అనే సూక్తి పెద్దల మాట వాస్తవమైంది. కటిక పేదరికం రికార్డితే కానీ డొక్కాడని ఓ అభాగ్యుడైన భవన కార్మికుని కి పెద్ద కష్టమే వచ్చి పడింది. ఆ అభాగ్య భవన కార్మికుడు సాయం కోసం దీనంగాఅభ్యర్థిస్తూ వేడుకుంటున్నాడు. గోరంట్ల పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపం ఏరియాలో బ్రహ్మంగారి గుడి సమీపంలో అద్దె ఇంట్లో నివాసముంటున్న విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన రాధమ్మ, లక్ష్మీనారాయణ చారి దంప తులు ఇద్దరు కుమారులు ఒక కుమార్తెతో కడు కష్టంతో బ్రతుకు జీవనం నెట్టుకొస్తూ జీవనం కొనసాగించారు. ఒక కుమార్తెకు కుమారునికి అతి కష్టం మీద పెళ్లి చేసి ఒక ఇంటి వారిని చేశారు ఇంకో కొడుకు ఎక్కడో కనిపించకుండా వెళ్లిపోయారు. ఇలాంటి అభాగ్యులైన బడుగు జీవులకు ఆర్థిక సహాయాన్ని అభ్యర్థించు కోవలసిన అవసరం ఇప్పుడు వచ్చింది. విషయానికొస్తే నిరుపేద కుటుంబంలో పుట్టిన రాధమ్మ లక్ష్మీనారాయణ దంపతులు సొంతిల్లు లేక చాలా కాలం నుండి అత్త ఇంట్లో నివాసం ఉంటున్నారు. గత ప్రభుత్వంలో వారికి జగనన్న ఇల్లు మండల పరిధిలోని జీనం వాండ్లపల్లి వద్ద మంజూరు కాగా అతి కష్టం మీద కొంచెం కొంచెం నిర్మాణపు పనులు చేస్తున్న సమయంలో... లక్ష్మీనారాయణ చారి భార్య రాధమ్మ ప్రమాదవశాత్తు జారిపడింది. ఆ సమయంలో వెనుక భాగంలో ఉన్న వెన్నుపూస దెబ్బతిని, చాలీచాలని ఆర్థిక పరిస్థితుల వల్ల స్థానికంగా ఉన్న ఆస్పత్రులలో వైద్యం చేయించుకున్న నయంకాలేదు.వెన్నుపూసమేజర్ ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. వైద్యులు సూచన మేరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించి దాదాపు ఒక్క సంవత్సరం ఆస్పత్రిలోనే లక్ష్మీనారాయణ చారి భార్యను చూసుకుంటూ ఉండాల్సి వచ్చింది. మంచానికే పరిమితమైన రాధమ్మకు వెన్నుపూస భాగంలో పెద్ద పుండు ఏర్పడడంతో గిద్దలూరు లో ప్రైవేట్ ఆస్పత్రిలో ఆయుర్వేద వైద్యం అక్కడ దాదాపు ఒక్క సంవత్సరం వైద్యం చూయించు కున్నాం. పుండు నయమైంది కానీ వెన్నుపూస మాత్రం నడవడానికి గాని కూర్చోవటానికి గాని వీలు లేకుండా పోయి మంచానికే పరిమితం ఇవ్వాల్సిన వచ్చింది రాధమ్మ పరిస్థితి...ఇప్పటికీ దాదాపు నాలుగు సంవ త్సరాల నుండి రాధమ్మ మంచానికే పరిమిత మైంది. ఇలాంటి భార్యను పోషించుకోవాలంటే బ్రతికించుకొంటూ కుటుంబాన్ని పోషించు కోవాలంటే రోజూ భవన కార్మికుని పనిచేస్తున్న లక్ష్మీనారాయణ చారి కుటుంబ జీవనం కష్టమైంది.మందుల కోసమే నెలకు దాదాపు నాలుగు వేల నుండి 5000 వరకు ఖర్చు అవుతుంది. గతంలో ఇంటికి చేసిన అప్పులు వైద్యానికి చేసిన అప్పులు వడ్డీ కట్టలేకభయాందోళనలతో బతుకుతున్న ఆ అభాగ్య జీవుడు ఇంటిలో తానొక్కడే కష్టపడి ఆమెను అనుతను చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదనతో బిక్కు బిక్కు మంటున్న లక్ష్మీనారాయణ చారి అపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. మానవతా దుప్పట్లు మహానుభావులు ఎవరైనా ఆర్థిక సహాయం అందించాలని దీనంగా ఎదురుచూస్తూ వేడుకుంటున్నాడు.ఆర్థికసహా యం అందించాల్సిన బ్యాంకువివరాలు..పిరాధమ్మ వైఫ్ అఫ్ పి.లక్ష్మి నారాయణ చారి. ఎస్బిఐ అకౌంట్ నెంబర్ :- 623635 18291 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గోరంట్ల బ్రాంచ్ ఐఎఫ్ ఎస్ సి కోడ్ : ఎస్బిఐఎన్ 000 272 లక్ష్మీనారాయణ చారి ఫోన్ నెంబర్ :8106822276ఫోన్‌పేనెంబర్: 9640151906

# గోరంట్ల తహసీల్దార్‌గా మారుతి బాధ్యతలు స్వీకరణ

**గోరంట్ల సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** గోరంట్ల మండల తహసీల్దార్‌గా జి.మారుతి పదవి బాధ్యతలు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ మారుతి అనంతపురం కలెక్టర్ ఆఫీస్ నుండి బదిలీపై గోరంట్ల తాసిల్దారుగా వచ్చారు.గతంలో గోరంట్ల తహసీల్దార్‌గా పని చేసిన జి అక్బల్ బాషా బదిలీపై కడప జిల్లాకు వెళ్లారు. అక్బర్ బాషా బదిలీపై వెళ్లినప్పటినుండి ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న రెడ్డి శేఖర్ ఇంచార్జ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా నూతన తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన మారుతి మాట్లాడుతూ మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతోసత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రెడ్డి శేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు





# మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

### తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున

**బెలుగుప్ప సెప్టెంబర్ 27 మనంన్యూస్:** మండల కేంద్రంలో ఉన్న ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మండల అభివృద్ధి అధికారి జీఎస్ రామచంద్ర , తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి బి మల్లికార్జునలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అదేవిధంగా ఎంపీడీవో జీఎస్ రామచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తుందని కావున విద్యార్థులందరూ ఇక్కడే భోజనం చేయాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా జిల్లా కార్యదర్శి మల్లికార్జు,న ఎంపీడీవో జీఎస్ రామ చంద్ర, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, యు ఓ ఆర్ డి మాధవరెడ్డి తదితరులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

# మహేష్ కుటుంబానికి అండగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** నిధులు లేకున్నా బద్దే నాయక్ మిత్రుడు ఎన్నారై ద్వారా బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిస్తున్నారు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ లో నిధులు లేకున్నా ఎన్నారై మిత్రుడు ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్నారు వివరాల్లోకెళ్తే శెట్టూరు మండలం కైరేవు గ్రామానికి చెందిన మహేష్ (36)అనారోగ్యంతో వారం క్రితం మరణించారు కుటుంబ పెద్ద మరణించాక వారి కుటుంబం చాలా దయనీయ స్థితిలో ఉంది.



ఇతనికి ముగ్గురు పిల్లలు కలరు మహేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌ను గ్రామస్తులు విన్నవించగా ట్రస్ట్ వారు ఓ ఎన్నారైకి వీరి కుటుంబ పరిస్థితులను వివరించగా మీ ట్రస్ట్ కార్యక్రమాలు నిరంతరం చూస్తుంటానని తప్పకుండా సహాయం చేద్దామని ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి2లక్షలుఇవ్వడానికి ముందుకొచ్చారు. 2 లక్షలు మహేష్ కూతురైన జాహ్నవి పేరుమీదపోస్ట్ఆఫీస్ లో 5ఏళ్ళ కాలానికి డిపాజిట్ చేయించి కుటుంబ సభ్యులకు ఖాతా పుస్తకాలను గ్రామస్తుల సమక్షంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ అందించారు.కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మెన్ సురేష్ ట్రెజరర్ అబ్దుల్ వాహబ్ సెక్రటరీ హరి సభ్యులు తిప్పేస్వామి సాయినాథ్ హనుమంతరాయుడు యువకులు తిమ్మరాజు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బోరంపల్లి వాటర్ షెడ్ ఛైర్మన్‌గా తలారి రామాంజినేయులు



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 27 మనంన్యూస్** : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలు మేరకు కళ్యాణదుర్గం బోరంపల్లి గ్రామ వాటర్ షెడ్ ఛైర్మెన్‌గా తలారి రామాంజినేయులు ఏంపిక చేయడం జరిగింది. ఉదయం గ్రామ సభ ఏర్పాటు చేసి స్థానిక టిడిపి సీనియర్ నాయకులు మారెప్ప మల్లికార్జున శర్మస్ ఆదినారాయణ రెడ్డి గంగిరెడ్డి గోపాల్ ఎర్రిస్వామి మల్లయ్య పవన్ బ్రహ్మయ్య పాఠశాల ఛైర్మెన్ బోయ రామాంజి నేయులు, డీలర్ రామాంజినేయులు మీసేవ బాబు గంగాధర తదితరులు ఆధ్వర్యంలో కమిటీ ఎంపిక చేయడం జరిగింది.వాటర్ షెడ్ పథకం ద్వారా గ్రామభివృద్ధికి ఉపయోగపడేలా నిధులను ఊయోగించేలా కార్యాచరణ అందరిని కలుపుకుని ముందుకువెళ్తామనినూతనరామాంజినేయులుతెలిపారు కొత్త కమిటీ వివరాలు :1.తలారిరామాంజినేయులు ఛైర్మెన్ ,2.గుండప్పాగారి ఎర్రిస్వామి వైస్ ఛైర్మెన్ కమిటీ సభ్యులు కట్టుమహేష్ గునిపల్లి శివ శంకర్ బీ బ్రహ్మయ్య హరిజన గంగాధర చాకలి రమేష్ హరిజన చంద్రశేఖర్ బి జానకి మాపై నమ్మకం ఉంచికమిటీలో అవకాశం ఇచ్చినందుకు ఎమ్మెల్యేకి ధన్యవాదములు తెలిపారు

# ఉపాధి హామీ పనులకు భారీగా వెళ్తున్న కూలీలు



**బెలుగుప్ప సెప్టెంబర్ 27 మనం న్యూస్ :** గ్రామాలలో ఉన్న కూలీలు ఇతర ప్రాంతాలకు వలస పోకుండా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకానికి కూలీలు భారీగా తరలి వెళ్తున్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నియోజకవర్గంలోని బెలుగుప్ప మండలం శ్రీరంగాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీరంగాపురం ,బుది వర్తి గ్రామాలలో ప్రతిరోజు 250 మంది దాకా కూలీలు ఉపాధి హామీ పథకం పనులకు వెళుతున్నారు. మండలంలో పనిచేస్తున్న ఏపీవో సూర్య ప్రకాష్ ,అదేవిధంగా టెక్నికల్ అసిస్టెంట్ నాగేంద్రప్పల సూచనల మేరకు శ్రీరంగపురం గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మన్న ఆధ్వర్యంలో దాదాపు 250 మందికి పైగా కూలీలు పనులకు వెళ్తున్నారు. అంతేకాకుండా ఆ గ్రామానికి చెందిన సీనియర్ మేట్ ఆది అర్హులైన ప్రతి ఒక్కరిని పనులకు తీసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ తమకు పనులు లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నా తరుణంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదే విధంగా ఉరవకొండ ఎమ్మెల్యే ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తమకు పనులు కల్పించరని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు శింగనమల ఇన్‌ఛార్జ్‌గా గంగా రాజేష్



**అనంతపురం, సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు సూచనల మేరకు అనంతపురం జిల్లా అసెంబ్లీలకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి యువ మోర్చా నాయకులను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు.ఈమేరకు శింగనమల నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్‌చార్జ్‌గా గంగా రాజేష్ రెడ్డిని నియమించినట్లు యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేశ్ తెలిపారు. ఈ సందర్భంగా గంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీ ప్రభుత్వంలో ప్రధాని నరేంద్రమోడీతోనే సాధ్యమవుతుందన్నారు. యువత అంతా ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారని, కావున శింగనమల నియోజకవర్గంలో సభ్యత్వాన్ని ఎక్కువ సంఖ్యలో నమోదు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నాకు అప్పగించిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించి శింగనమల నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని గంగ రాజేష్ తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయం పత్తి పంట పరిశీలన

– జిల్లా వ్యవసాయశాఖ అధికారి వైవి సుబ్బారావు



**మడకశిర, సెప్టెంబర్ 27,మనంన్యూస్:** మడకశిర మండలం జిల్లెడ గుంట గ్రామంలో ప్రకృతి సేద్యంలో సాగుచేసిన పత్తి పంటను శుక్రవారం జిల్లా వ్యవసాయశాఖ అధికారి వైవి సుబ్బారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పత్తిపంట సాగు చేయడం వలన మిత్రపురుగులు అభివృద్ధిచెంది పురుగు మందుల ఖర్చు తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు. ఘనజీవామృతము, ద్రవ జీవామృతం ఉపయోగించడం వలన నేల యొక్క భూసారం పెరిగి నేల ఆరోగ్యంతో పాటు పంటదిగుబడికూడా పెరుగుతుందన్నారు.ద్రవ జీవామృతం పిచికారి చేయడం వలన పూత పిందె బాగావచ్చి అధిక దిగుబడిని సాధించవచ్చు అన్నారు. పత్తితోపాటు అంతర పంటలుగా కంది సాగు చేయడం వలన అదనపు ఆదాయం కూడా పొందవచ్చు అన్నారు. రైతు విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రకృతి సేద్యంలో పంట పండించడం వలన ఖర్చు బాగా తగ్గిందని పంట కూడా బాగాఆరోగ్యంగాఉందనిసంతోషంవ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు కృష్ణ మీనన్, మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, ఏపీసిఎన్ఎఫ్ ఏఓ కృష్ణ చైతన్య, మాస్టర్ ట్రైనర్ రమేష్, రైతు సేవ కేంద్రం సిబ్బంది శ్రీరామ్ నాయక్ రదితరులు రైతులు పాల్గొన్నారు.

# కర్నాటక హెూంశాఖ మంత్రి డాక్టర్ పరమేశ్వరకు శుభాకాంక్షలు

– సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి



**మడకశిర, సెప్టెంబర్ 27, మనంన్యూస్:** కర్నాటక రాష్ట్ర హెూంశాఖ మంత్రి డాక్టర్ పరమేశ్వరను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి శుక్రవారం బెంగళూరులో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు తాజా రాజకీయ పరిస్థితులపై పలు ముఖ్యమైన అంశాలుపట్ల సుదీర్ఘంగా చర్చించుకున్నట్లు విశ్వాసనీయ వర్గాలద్వారా తెల్సింది.

# పెద్దాసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం



**అనంతపురం, సెప్టెంబర్ 27, మనంన్యూస్** : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ "పుట్టినిల్లు" ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు కీర్తిశేషులు హాజీ మెహరునీసా 4వ వర్ధంతి సందర్భంగా భర్త నబి రసూల్, వారి కుటుంబ సభ్యులు బి.జాహిద, బి.అమానుల్లా బాబా మెహబూబ్, ఆర్ ఇస్ అలీ ఖాన్ సహకారంతో అన్నదాన కార్యక్రమం చేసామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ.. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడం ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించినసంపదలోకొంతధనంఅవసరంలోఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయం. ఇవాళ దాదాపు 250 మందికి అన్నదానం చేయడం ఎంతో సంతోషంగాఉంది. ఆసుపత్రి వద్ద సుదూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి వృద్ధులు,మహిళలు,చిన్నపిల్లలఆకలితీర్చటానికిఇలాంటిఅన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రిజ్వానా, సుబ్రహ్మణ్యం, కిష్టప్ప, మణిదీప్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

# జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేయాలి

పరిశ్రమల స్థాపనలకు ప్రోత్సాహం అందించాలి – నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, సెప్టెంబర్ 27 మనంన్యూస్ ప్రతినిధి :** జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 50 వ జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనలకు అవసరమైన ప్రోత్సాహం అందించాలన్నారు. జిల్లాలోని ఉపాధి అవకాశాలు సృష్టించే తయారీ, సేవారంగ పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సాహించాలని ఆదేశించారు. సింగిల్ విండో పోర్టల్‌లో పారిశ్రామిక వేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయములో ఆమోదించాలని కాలుష్య నియంత్రణ బోర్డు, అగ్ని మాపక అధికారులను ఆదేశించారు. పిఎంఈజిపి పథకం ద్వారా ఋణము మంజూరైన యూనిట్లు అన్ని గ్రౌండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎల్.డి.ఎం, జిల్లా పరిశ్రమల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వాడుకలో లేని ప్రభుత్వ భవనాలను జిల్లాలోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించాలని కోరారు.జిల్లా ఛాంబర్ ఆప్ కామర్స్ అధ్యక్షులు శేషాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని డి.హీరేహాల్ మండల సమీపములో స్టీల్ బేస్డ్ తయారీ పరిశ్రమలు స్థాపించడానికి అవకాశము వున్నదని తెలిపారు.సమావేశంలో జిల్లాలో 2023-27 ఇండస్ట్రియల్ పాలసీలో 23 యూనిట్లకు గాను రూ.340.17 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఇంచార్జి జిల్లా పరిశ్రమల అధికారి కే.రాజశేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, నగరపాలక సంస్థ కమిషనర్ జి.నాగరాజు, ఫ్యాక్టరీస్ డిడి శ్రీనివాసులు నాయక్, మైన్స్ జియాలజీ డిడి వెంకటేశ్వర్లు, కమర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ మురళి మనోహర్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిటిసి వీర్రాజు, ఏపీపీసీబీ ఈఈ ముని ప్రసాద్, డీపీఓ ప్రభాకర్ రావు, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, ఏపీఐఐసీ జెడ్ఎమ్ సోనీ, బిసి వెల్ఫేర్ డిడీ ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ఏపీఎస్ఎఫ్సి బిఎం మహేష్, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, డిహెచ్ఓ నరసింహారావు, ఫ్యాప్సియా ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి చిన్న వెంకటేష్, ఎస్ఎస్సిసిఐ ప్రతినిధి రాజ్ కుమార్, ఏపికెవిఐబి ప్రతినిధి వెంకటరమణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, నెడ్ క్యాప్ అభివృద్ధి అధికారి కిషోర్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారితో పాటు హిందూ దేవుళ్కు సర్వమతాలవారితో ఉన్న తత్సంబంధాలు

– తమ తమ రాజకీయాల ఉనికి కోసం అనవసరమైన ప్రకంపనలు





**మడకశిర, సెప్టెంబర్ 27,మనంన్యూస్:** తిరుమలతిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారితో పాటు హిందూ దేవుళ్ళకు సర్వమతాల వారితో తత్సంబంధాలు బలంగా ఉన్న విషయం తెల్సిందే. అయినను తమ పదవులను కాపాడుకునేందుకు రాజకీయ ఉనికి కోసం రాజకీయ పార్టీలు అనవసరంగా, అసత్య ప్రచారం చేస్తూ శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేవిదంగా ప్రకులాడటం దురదృష్టకరం. శ్రీవారి, హిందూ దేవుళ్ళు అసలు విషయం వివరాల్లోకి వెళితే శ్రీవారి భార్యగా చెప్పబడే బీబీ నాంచారమ్మ (ముస్లిం).శ్రీ రాముడి వీర భక్తుడు కబీర్ దాస్ (ముస్లిం).వీరబ్రహ్మేంద్ర స్వామి వీర భక్తుడు కక్క (ఎస్సీ). అయ్యప్ప స్వామికి ప్రియ మిత్రుడు వావర్ (ముస్లిం). హిందూమతానికి చెందిన పాటలు అద్వితీయంగా, అమిత భక్తితో పాడటంలో ప్రసిద్ధుడు జేసుదాసు (క్రిస్టయన్).దేవుళ్లకే లేని ఆమతాలు ఈ రాజకీయ పార్టీలకు,మనకు ఎందుకు? ఒక్కసారి మనమందరం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఏ రాజ్యాంగంలో రాశారు పరాయి మతస్తుడు హిందూ దేవుళ్లను పూజించకూడదని? ఏ పురాణాల్లో చెప్పారు హిందూ దేవుడు హిందువులకే సొంతమని? చరిత్ర ఒక్కసారి చూస్తే ఓట్లు కోసంకాదు తమ రాజకీయ ఉనికి కోసమేనని చిల్లర వేషాలు వేస్తున్న ఈరాజకీయసన్యాసులుకు బుద్ధి చెప్పాల్సిన సమయం, అవసరం వచ్చింది. ప్రస్తుతం శ్రీవారి ప్రసాదం లడ్డులో అసలైన నెయ్యి కలపడం లేదని, పలు జంతువుల కొవ్వు పదార్థాలను కల్తీ చేస్తున్నారని గత వారం రోజులుగా అధికారపక్షం చేస్తున్న విమర్శనలు, వారికి వ్యతిరేకంగా మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కల్పించుకుని స్పందిస్తూ నేడు వైఎస్ జగన్శ్రీవారి దర్శనం కోసం తిరుమల తిరుపతికి వస్తున్నవిషయం తెల్సిందే. ఏది ఏమైననునేడుశనివారం శ్రీవారి సన్నిధిలో ఏం జరుగుతుందోకొన్ని గంటలు నిరీక్షించాల్సిందే.



# అసంఘటిత కార్మికుల సమస్యలపై 30న ఛలో కలెక్టరేట్ కార్యక్రమం



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో నేడు సివిల్ సప్లై హామాలీలు అంగనవాడీలతో కలసి చలో కలెక్టరేట్ కార్యక్రమం కరపత్రాలను విడుదల చేసిన సిఐటియూ నాయకులు ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలు సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్ కోరుతూ ఈనెల 30న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చలో కలెక్టరేట్ సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు 2014 జూన్ ముందు నుంచి నేషనల్ హెల్త్ మిషన్ ఇతర వైద్య ఆరోగ్య పథకాల్లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు మెడికల్ కాలేజ్ సిబ్బంది వివిధ వైద్య విభాగాల్లో వయోపరిమితి లిచ్చి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కోపరేట్ సొసైటీ మెడికల్ రెప్స్ సమగ్ర శిక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వెటర్నరీ అగ్రికల్చర్ 108 104 ఎలక్ట్రికల్ ఫారెస్ట్ ఎన్హెచ్ఎం సివిల్ సప్లై హామాలీలకు కూలీ రెట్లు పెంచాలి ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలి అంగనవాడీల వేతనాల పెంపుపై కమిటీ వేయాలి తదితర రంగాల్లో పనిచేస్తున్న వారికి హెచ్ఆర్ పాలసీ సమాన పనికి సమాన వేతనం ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు రైల్వే ఆయిల్ గ్యాస్ సెక్టార్లు బిఎస్ఎన్ఎల్ పోస్టల్ బ్యాంకింగ్ సెక్టార్లో సంవత్సరాల తరబడి ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలన్నారు గురుకుల విద్యాలయాలలో అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న వారందరనీ రెగ్యులర్ చేయాలన్నారు ఇతర ప్రభుత్వ శాఖల్లోనూ టైం స్కేలు కంటిజెంట్ పార్ట్ టైం గెస్ట్ పీస్ రేట్ గౌరవ వేతనం తదితర నాన్ రెగ్యులర్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు సౌకర్యాలు అమలు చేయాలన్నారు సమా పనికి సమాన వేతనం ఈపీఎఫ్ ఈఎస్ఐ తదితర అన్నింటినీ వర్తింపజేయాలని కోరారు కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత తొలగించిన కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు ఈ సమస్యల పరిష్కారం కోరుతూ 30న చేపట్టిన చలో కలెక్టరేట్లో జిల్లాలోని కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హామీలీలు రామచంద్ర ఈశ్వర్ గోవిందప్ప భవిత్ అంగనవాడీ ప్రాజెక్టు కార్యదర్శి పాతక్క నాయకులు లక్ష్మి తులసి పద్మా తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎమ్మెల్యే సత్యకుమార్



**ధర్మవరం, సెప్టెంబర్ 27 మనం న్యూస్ :** అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో ధర్మవరాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారంధర్మవరం ఎన్డీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి చేపట్టవలసిన కార్యచరణ ప్రణాళికలపై ఆయన సంబంధిత జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డి.ఆర్.డి. ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయేంద్రప్రసాద్,వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్శివారెడ్డి, ఆర్. డబ్ల్యూ.ఎస్. మల్లికార్జునప్ప, ఆర్.అండ్.బి. ఎస్.ఇ సంజీవయ్య, నేషనల్ హైవే అధికారులు, నియోజక వర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఈఓపిఆర్డి లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నియోజక వర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తిం చడానికి ఈ సమీక్ష సమావేశం నిర్వహిం చడం నిర్వహిస్తున్నామన్నారు.అందుకు సంబంధిత అధికారులు ప్రణాళిక రూపంలో తనకు నివేదికలు అందజేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడెక్కడ తాగునీటి పైపులు లీకేజ్ ఉన్నాయో వాటిని వెంటనే గుర్తించి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని వాటిని సక్రమమైన మార్గంలో అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు చేరవేయడంలో అధికారుల కృషి ఉండాలని తెలిపారు, ఉపాధిపనులపై కూలీలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.15 వ ఆర్థిక సంఘం నిధులు ఎలా ఖర్చు పెడుతున్నారు,ఏ, ఏ రంగాలకు ఎలా అమలు చేస్తున్నారో నివేదికల రూపంలో తనకు అందజేయాలని అధికారులను ఆదేశిం చారు. జిల్లాలో జలజీవనమిషన్పనులుపూర్తి చేయాల న్నారు. ధర్మవరంనియోజక వర్గంలో 4 మండలాలు, 208 ఆవాసాలు ఉన్నాయని, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం, సీపీడబ్ల్యూఎస్ పథకాలు, పీడబ్ల్యూఎస్ పథకం, చేతి పంపుల ద్వారా ఈ ఆవాసాలన్నింటికీప్రజలకుసురక్షిత నీరు అందజేయాలన్నారు.ఈ ఏడాది డిసెంబర్ కల్లా గ్రామీణ కుటుం బాలకు ప్రతి ఇంటికి 55 ఎల్. పి.సి.డి.తో కుళాయి కనెక్షన్లు అందించడమే లక్ష్యంగా జల్ జీవన్ మిషన్ పనిచేస్తుందని తెలిపారు.ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందజేయవలసిన బాధ్యత అధికారులకు ఎంతైనా ఉందన్నారు.



# మడకశిర ఆర్అండ్బి డిఇగా జగదీశ్ గుప్తా

– ఎఇగా నరసింహమూర్తిలు బాధ్యతలు స్వీకరణ





**మడకశిర, సెప్టెంబర్ 27,మనంన్యూస్:** మడకశిర రోడ్లు, భవనాలు శాఖ డిఇగా జగదీష్ గుప్తా, ఎఇగా నరసింహమూర్తిలు శుక్రవారం తమ పదవి బాధ్యతలను స్వీకరించారు.ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదలిలో భాగంగా చిత్తూరు జిల్లా వి.కోట నుంచి మడకశిర డిఇగా గుప్తా, అనంతపురము జిల్లా, శింగనమల నుంచి మడకశిర ఎఇగా మూర్తిలు ఇక్కడికి బదలిపై వచ్చారు. మడకశిర ఆర్ అండ్ బి డిఇ, ఎఇ లను క్లాస్ వన్ కాంట్రాక్టర్ గుండుమల జయప్ప మర్యాద పూర్వకంగా కలసి ఇరువురికి శాలువాకప్పి పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. గత వైసిపి పాలనలో మడకశిరలో రోడ్లు, భవనాలుశాఖ ఏదోగతి పాలైన విషయం తెల్సిందే. ఏది ఏమైనను మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రత్యేక కృషితో ఆర్అండ్బి రోడ్లును అభివృద్ధి చేయగలరన్న ఆశలు ఈ ప్రాంతప్రజల్లో చిగురించడం విశేషం.

# విరివిగా చెట్లను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

– గ్రీన్ భారత్ చైర్మన్ డాక్టర్ శంకర నారాయణ



**పుట్టపర్తి సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** విరివిగా చెట్లను నాటి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత విద్యార్థులపై ఉందని గ్రీన్ భారత్ చైర్మన్ డాక్టర్ శంకర నారాయణ పేర్కొన్నారు. పుట్టపర్తి మండల పరిధిలోని చిన్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెట్ల నాటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ప్రధాన ఉపాధ్యాయులు ప్రభావతమ్మ సహకారంతో తెలుగుదేశం నాయకులు సామకోటి ఆదినారాయణ, చెర్లోపల్లి రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు ప్రభావతమ్మ మాట్లాడుతూ గ్రీన్ భారత్ ఫౌండేషన్ వలన విద్యార్థులకు మొక్కలు పంపిణీ తో పాటు మొక్కలు నాటడం ఒక బృహత్వమైన కార్యక్రమనీ జిల్లా వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి పర్యావరణాన్ని ఎంతో పరిరక్షిస్తున్నారని తెలిపారు.

# సహకార సంఘం అభివృద్ధికి...రైతులు భాగస్వాములు కావాలి

జనరల్ బాడీ సమావేశంలో సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ ప్రభాకర్ నాయక్



**ఆమడగూరు, సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** సహకార సంఘం అభివృద్ధికి రైతులు భాగస్వాములు కావాలని సహకార సంఘం పర్సన్ ఇన్చార్జి ప్రభాకర్ నాయక్ రైతులను కోరారు. శుక్రవారం ఆమడగూరు సహకార బ్యాంకులో జనరల్ బాడీ సమావేశం( మహాసభ) నిర్వహిం చారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి సహకార సంఘ పర్సన్ ఇంచార్జ్ ప్రభాకర్ నాయక్ మాట్లాడుతూ సహకార సంఘం ప్రతి ఏడాది రెండుసార్లు సంఘంలో ఉన్న రైతులతో కలిసి జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా ఆమడగూరు సహకార సంఘం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలుతో పాటు, సహకార సంఘం చేపట్టిన క్రయవిక్రాయాలపై చర్చించేందుకు జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రాథమిక సహకార పరపతి సంఘం ( సొసైటీ) బ్యాంకులో రైతులకు సంబంధించిన పంట రుణాలు, తదితర డాక్యుమెంట్లు కంప్యూటరీకరుణ,( ఆన్లైన్ ) జరుగుతుందన్నారు. సహకార సంఘంలో సభ్యత్వం ఉన్న రైతులందరూ తమ పట్టాదార్ పాస్ పుస్తకం తో పాటు, ఆధార్, రేషన్, పాన్ కార్డు, జిరాక్స్ ప్రతులుతో పాటు, రెండు పాస్ ఫోటోలు, ఆమడగూరు సహకార సంఘం కార్యాలయంలో అందజేయాలన్నారు. లేనిపక్షంలో డైరెక్టర్ ఎన్నికలలో ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉండదని సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ ప్రభాకర్ నాయక్ స్పష్టం చేశారు. రైతులు గమనించి రైతులకు సంబంధిం చిన వివరాలను స్థానిక సహకార సంఘం కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఆమడగూరు సహకార సంఘంలో దాదాపు 3221 మందు రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారని అందులో 2700 మంది రైతులు ఆధారాలు సమర్పించారని మిగిలిన రైతుల కూడా వారంలోగా ఆధారాలు సమర్పించాల న్నారు. అలాగే సహకార బ్యాంకులో పంట రుణం తీసుకుని మృతి చెందిన వారు ఆ కుటుం బంలో వారసుల పేరు తో పంట రుణం మార్చేందుకు సహకార సంఘం వెసులుబాటు కల్పించిందన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం జనరల్ బాడీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను జిల్లా సహకార బ్యాంక్ ఉన్నతాధికారు లకు నివేదికలు సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఆడిటర్ సాహిద్ బాషా, మేనేజర్ గోపాల్, సహకార సంఘం సీఈవో పద్మనాబరావు, సిబ్బంది నాగవేణి , రమణారెడ్డి, గోవిందు, రైతులు పాల్గొన్నారు

# విద్యార్థి ధీరజ్ను అభినందించిన ర్రాష్టమంత్రి సవితమ్మ...

– ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్బంగా గోరంట్ల బాలురపాఠశాల విద్యార్థి ధీరజ్ తయారు చేసిన మొబైల్ యాప్ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి యస్.సవితమ్మ

**గోరంట్లసెప్టెంబర్ 27 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణంలోని గంధం శ్రీధర్ కుమారుడు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థి గంధం ధీరజ్ను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ అభినందించారు. పెనుగొండ పట్టణంలోని రాష్ట్ర మంత్రి స్వగృహంలో గోరంట్ల మండల టిడిపి నాయకులు గంధం శ్రీధర్, శుక్రవారం కలిశారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థి ధీరజ్ తయారు చేసిన మొబైల్ యాప్ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి యస్.సవితమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి ధీరజ్ ను రాష్ట్ర మంత్రి అభినందిం చారు. ఈ సందర్భంగావిద్యార్థి గంధం ధీరజ్ తయారు చేసిన ఈ యాప్ నందు శ్రీ సత్యసాయి జిల్లా నందు గల వివిధ పర్యాటక ప్రాంత వివరాలను మరియు వాటి ప్రాముఖ్యతను తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ మరియు తమిళం భాషల్లో ఉంటుందని,ఈ యాప్ నందు ఏయే పర్యాటక ప్రాంతం ఎంత దూరంలో ఉన్నదో ఒకే స్క్రీన్ నందు అన్ని పర్యాటక ప్రాంతాల యొక్క దూరాలను కూడా తెలియజేస్తుందని మరియు ఆ ప్రాంతానికి రూట్ మ్యాప్ కూడా చూపిస్తుందని రాష్ట్ర మంత్రికి వివరించారు.అలాగే ప్రస్తుతం ధీరజ్ తయారుచేస్తున్న మరికొన్ని మొబైల్ అప్లికేషన్ గురించి తెలుసుకుని రాష్ట్ర మంత్రి ధీరజ్ ను అభినందించారు.ఇంత



చిన్న వయస్సులోనే ధీరజ్ చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకుని నీకు భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తానని రాష్ట్ర మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో గంధం శ్రీధర్, బాలకృష్ణ చౌదరి, పచ్చా అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ యాప్ ను ప్లే స్టోర్ నందు ఎస్ ఎస్ యస్ టూరిజం అని టైపు చేసి డౌన్లోడ్ చేసుకోవచ్చునని ధీరజ్ తెలిపారు.

# జిల్లా ఎస్పీని కలిసిన పెనుగొండ డిఎస్పి

**పుట్టపర్తి సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ విరత్నాను ఇటీవల పెనుగొండ డిఎస్పీగా నూతనంగా అభ్యర్థులు చేపట్టిన వెంకటేశ్వర్లు శుక్రవారం ఆమెను కలిశారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలోఎస్పీవిరత్నను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేనా అందజేశారు. డిఎస్పీవెంకటేశ్వర్లుఇంటలిజెన్స్డిఎస్పీగాపనిచేస్తూబదిలీపై పెనుగొండ డిఎస్పీగాబాధ్యతలుచేపట్టారు.విధులనుఅంకితభావంతోనిర్వహించి ప్రజా సమస్యలనువెంటనేపరిష్కారంచూపుతూప్రజలమన్ననలుపొందాలని ఎస్పీ సూచించారు.



## ప్రధాన రహదారిని పరిశీలించిన పంచాయతీ అధికారులు

మనం వార్తకు స్పందన



**ఆమడగూరు,సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** ఆమడగూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారిలో చిన్నపాటి వర్షానికి చిత్తడిగా మరి అరహదారి ఓ చెరువుల తలపిస్తుంది అని శుక్రవారం మనంలో ప్రచురించడంతో హుటాహుటిన ఈవో ఆర్ డి నసీమా, పంచాయతి కార్యదర్శి చంద్ర రహదారిని పరిశీలించి త్వరలోనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రహదారు పనులు చేపట్టేం దుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రహదారి సమస్యను ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మనంకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గోరంట్ల ట్రాన్స్కో ఏఈగా బాలకృష్ణా నాయక్ బాధ్యతలు స్వీకరణ



**గోరంట్ల సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** గోరంట్ల ట్రాన్స్కో ఏఈగా బాలకృష్ణా నాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గోరంట్ల మండలఏఈగావిధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు ను గాండ్లపెంటకు బదిలీ కాగా... నల్లమాడ ఏఈ విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణా నాయక్‌ను గోరంట్ల ఏఈగా ఉన్నతాధికారులు బదిలీ చేసారు

## సీజనల్ వ్యాధులపై అవగాహన...



**పుట్టపర్తి సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని జగరాజుపల్లి గ్రామంలో శుక్రవారము డ్రైడే ఫ్రైడే నిర్వహించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం గడపాలని అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు వ్యక్తిగత శుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించి, దోమ పుట్ట కూడదు, కుట్ట కూడదు, చిన్నదోమ పెను ప్రమాదం, దోమతెరలు వాడాలని, గ్రామంలోనీటి నిల్వలు దోమలకు ఆవాసాలు, వేపాకు పొగ దోమలుకు సెగ అనీ తెలిపారు. మలేరియా, డెంగ్యూసుదూరంపెట్టండని,ప్రజలుఆరోగ్యవంతమైన జీవనం సంతోషకర మైనజీవనం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ఎం ఎల్ హెచ్ పి అపర్ణ ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ తోళ్ల నరసింహులు మృతి



**ఓడిచెరువు సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** వివిధ పత్రికలలో గత రెండు దశా బ్దాలు పాత్రికేయ వృత్తిలో ఉంటూ ప్రజామన్నను పొందిన తోల నరసింహులు అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు సొంత పత్రిక ఎడిటర్‌గా ఓడి చెరువు మండల కేంద్రంలో ఉంటూ రాజకీయ ప్రస్థానం చేశాడు గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ స్వగ్రామమైనమహమ్మదాబాద్ నందు ఉంటున్నాడు శుక్రవారం ఆయన మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఎంతో మందితో సన్నిహిత సంబంధాలు ఉన్న తోళ్ల నరసింహులు అందరితోనూ మంచి పేరు సంపాదించు కున్నాడు. అలాంటి వ్యక్తి నేడు మన మధ్య లేదని తెలియడంతో పలు పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతునికి నివాళులర్పించారు

# గుట్టలు మాయం...రెచ్చి పోతున్న మాఫియా

పట్టపగలే మైనింగ్, మట్టి జోరుగా రవాణా - జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు - బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు



**అనంతపురం సెప్టెంబర్ 27 మనం న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం,డి.హిరేహళ్ మండల ప్రాంతాల్లో గుట్టలు మాయం.పి ఎం నంబర్. 147. సర్వే నంబర్ 294 నందు యదేచ్ఛగా పట్టపగలే మట్టి, మైనింగ్ తరలిస్తున్న స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదంటూ బీఎస్పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజ్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు మాట్లాడుతూ డి.హిరేహల్ మండలంలోని జాజరకల్ గ్రామంలో మైనింగ్ మట్టి మాఫియా చెలరేగుతోం దని కలెక్టర్ ను విన్నవించుకున్నట్లు పేర్కొన్నారు.ఆ ప్రదేశంలో భారీ యంత్రాలతో దాదాపు 30 టిప్పర్లతో యధావిధిగా కొనసాగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలు దానికి తోడు అనుబంధంగా అక్రమంగా నడుస్తున్న క్రస్సర్స్ కార్యకలాపాలు ఇలా అడిగే వారు ఎవరు లేరు అంటూ మాఫియా రెచ్చిపోతుంది దీనిపై తాసిల్దార్‌కు పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోని రెవెన్యూ అధికా రులు, మైనింగ్ జియాలజీ అధికారులు. వీరి సహాయ సహకారాలు ఉండడం వల్లే రవాణా జోరుగా సాగుతోంది. అధికారులకు వాటాలు ముట్టడం తోనే మాఫియా ఇంతగా బరితెగించి పట్టపగలే అక్రమ కార్యకలాపాలు సాగడానికి కారణం. ఇంత జరుగుతున్న ఏమీ తెలియనట్టు అధికా రులు పట్టించుకోకపోవడంపై అంతర్యం ఏమిటన్నారు. ఇలాంటి ఆగడాలెన్నో రాయదుర్గం నియోజకవర్గంలో జరుగుతున్న మైనింగ్, ఇసుక, మాఫియా జరుగుతున్నా అధికారులు వత్తాసు పలుకుతున్నారు. మా దగ్గర ఉన్న అనేకమైన ఆధారాలతో త్వరలోనే మీడియా ముఖంగా వెల్లడిస్తామన్నారు. మైనింగ్ బ్లాస్టింగ్ కూడా జరుగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఇలాంటి అక్రమాలకు పాల్పడతార న్నారు. దీనిపై బహుజన సమాజ్ పార్టీ తహసిల్దార్ కు విన్నవించుకున్న ఫలితం శూన్యం. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ పరిశీలించి చర్యలు చేపడుతామన్నారు. ఇలానే అక్రమంగా రవాణా కొనసాగితే త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు.అక్కడికి స్పందించకపోతే న్యాయ పోరాటానికి సిద్ధమవుతామని,అవసరమైతే మొత్తం ఆధారాలతో హైకోర్టును సంప్రదిస్తామని తెలిపారు. ఇప్పటికైనా మైనింగ్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు కోరారు సహజ వనరులు ఇలా దోచుకుంటూ పోతే ప్రభుత్వానికి ప్రజలకు పెద్ద మొత్తం లో నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. దీనిపై అధికారులు, నాయకులు ఎంతటి వారినైనా వదలకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కుళ్లాయప్ప పట్టణ ఉపాధ్యక్షుడు జిలాన్ భాష సీనియర్ మహిళా నాయకురాలు కే రత్నమ్మ తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలు ఆపదలో ఉంటే తక్షణమే స్పందిస్తూ

నేను ఉన్నాను అంటూ బాధ్యతగా సాయం అందిస్తూ - కొండంత అండగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**రొళ్ల (మడకశిర), సెప్టెంబర్ 27,మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆపదలో ఉంటే తక్షణమే స్పందిస్తూ,నేను ఉన్నాను అంటూ తనవంతు బాధ్యతగా సాయం అందిస్తూ కొండంత అండగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తీరుపట్ల నియోజకవర్గం పార్టీ శ్రేణులు తమ హర్షం వ్యక్తం చేసారు.రొళ్ళ మండలం టిడిపి కార్యకర్త నరసింహ మూర్తి ద్విచక్ర వాహనంలో కింద పడటంతో హిందూపురం ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న సమాచారం తెలుసుకున్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు వెంటనే స్పందించి చికిత్స ఖర్చులకోసం రూ 20 వేలు ఆర్థిక సహాయం అందించారని టిడిపి రాష్ట్ర కుంచిటివక్కలిగా సాధికారత కన్వీనర్ వివిఎం పాండురంగప్ప, మండల కన్వీనర్ దాసిరెడ్డిలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్రవాహనంలో రోడ్డు ప్రమాదానికి గురై హిందూపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నరసింహమూర్తిని పరామర్శించి ఎమ్మెల్యే రాజు చేసిన ఆర్థిక సహాయం నగదును అందించడం జరిగిందన్నారు. బాధిత కుటుంబ సభ్యులుఎమ్మెల్యే కు ధన్యవాదా లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యదర్శి జికె ఈరన్న, టివిఎస్యుసి ఉపాధ్యక్షుడు మూర్తి, జనసేనపార్టీ నాయకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున



**తనకల్లు, సెప్టెంబర్ 27( మనంన్యూస్):** తనకల్లు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బదిలీల్లో భాగంగా రీ సర్వే, డిప్యూటీ తహసిల్దార్‌గా మల్లికార్జున శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడున్న డిప్యూటీ తహసిల్దార్ శారద బదిలీ అవ్వగా నల్లమాడ నుంచి తనకల్లు తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టారు. డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ గతంలో కూడా ఈ మండలానికి ఆర్ఐగా సేవలందించానని, మళ్లీ ప్రమోషన్‌పైనఇదేమండలానికి డిప్యూటీ తహసిల్దార్, రిసర్వే విభాగానికి వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## నేడు వైసిపి ఆధ్వర్యంలో హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో పూజలను జయప్రదం చేద్దాం



- చంద్రబాబు పాపాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రక్షాళన చేద్దాం - ఎంపిపి ఈరన్న

**అమరాపురం, సెప్టెంబర్ 27,మనంన్యూస్:** నేడు శనివారం వైసిపి ఆధ్వర్యంలో ప్రసిద్ధి శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో తలపెట్టిన ప్రత్యేక పూజలను జయప్రదం చేయాల్సిందిగా అమరాపురం ఎంపిపి బోయ ఈరన్న తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తిరుమల పవిత్రతకు సిఎం చంద్రబాబు భంగం కలిగిస్తున్నారని దీనిలో భాగంగానే తిరుమల శ్రీ వారి ప్రసాదం లడ్డుకు వాడే నెయ్యిలో కల్తీ జరగకుండానే జరిగిందని చంద్రబాబు అసత్య ఆరోపణలు చేస్తూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారన్నారు. రాజకీయ దుర్బుద్ధితోనే చంద్రబాబు అబద్దాలు ఆడుతున్నారన్నారు.శ్రీ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వైభవాన్ని టిటిడి పేరు ప్రఖ్యాతాలను లడ్డు పవిత్రతను చంద్రబాబు అపవిత్రం చేస్తున్నర న్నారు. చంద్రబాబు చేసిన పాపాలను ప్రక్షాళన చేసేందుకు మాజీ సిఎం, వైసిపి వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మేరకు హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడ మైనదన్నారు. కావున పూజ కార్యక్రమానికి వైసిపి మండల, పంచాయతీ లకు చెందిన వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు,ప్రజా ప్రతినిధులు,ప్రతి ఒక్కరు తప్పక పాల్గొని పూజ కార్యక్రమాన్ని విజయవంత చేయ వలసినదిగా ఎంపిపి కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ త్రిలోక్ నాథ్, జడ్పీటీసీ స్వారక్క నరసింహమూర్తి, ఎం పీటీసీ జయరాం యాదవ్, నారాయణ గౌడ్, కెంచప్ప, సర్పంచులు,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం..

### ప్రజా సమస్యలు పరిష్కరిద్దాం..తెలుగుదేశం నేత పరిటాల శ్రీరామ్



**ధర్మవరం సెప్టెంబర్ 27 మనం న్యూస్** : తమ కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్దామని, ప్రజా సమ స్యలు పరిష్కరిద్దామని తెలుగుదేశం నేత పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. శు క్రవారం పట్టణంలోని గాంధీనగర్ సర్కిల్ వద్దగల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. నియోజక వర్గంలో ప్రజల మౌలిక అవసరాలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని కోరుతూ దేశం నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు తమ సమస్యలను పరిటాల శ్రీరామ్ దృష్టికి అర్జీల రూపంలో అందజేశారు. ప్రజల సమస్యలపై పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుం దన్నారు.ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజల మన్నలను పొందుతామన్నారు.



## బుక్కపట్నం ఎస్సైగా కృష్ణమూర్తి పదవీ బాధ్యతలు



**బుక్కపట్నం సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** బుక్కపట్నం పోలీస్టేషన్లో నూతన ఎస్సైగా కృష్ణమూర్తి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన సురేశ్‌బాబు నంద్యాల జిల్లాకు బదిలీ అయ్యా రు. పదవీ బాధ్యతలు స్వీకరించిన కృష్ణమూర్తి ఎస్సైకు పోలీసు సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి, మండలంలో శాంతి భద్రతలు, సమస్యాత్మక గ్రామాల గురించి చర్చించారు.

## అనంత ఆర్డీఓగా గుత్తా కేశవ నాయుడు



**అనంతపురం సెప్టెంబర్ 27 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురమురెవెన్యూ డివిజినల్ అధికా రిగా గుత్తా కేశవ నాయుడు నియమితుల య్యారు. గతంలో ఆయన అనంతపురం ఆన్ సెట్ సీఈఓగా, గృహ నిర్మాణ శాఖ పీడీగా పని చేశారు.జిల్లాపై మంచి పట్టు, అవగాహన కలిగి ఉన్నారు. ఎట్టకేలకు తిరిగి ఆనంతపురానికి ఆర్‌డిఓగా వచ్చారు.

## జేఆర్‌సిల్క్స్ అక్రమాలపై చర్యలు చేపట్టండి : చేనేతలను ఆదుకోండి

### సీఎం చంద్రబాబుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వినతిపత్రం



**ధర్మవరం సెప్టెంబర్ 27 మనం న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజక వర్గంలోని వేల్పుమడుగు క్రాస్ వద్ద గల జె.ఆర్. సిల్క్స్ అక్రమాలపై చర్యలు చేపట్టాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ శు క్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. పట్టు,చేనేత పరిశ్రమలకు ప్రసిద్ధి గాంచిన ధర్మవరంలో జే.ఆర్. సిల్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం జెట్లూమ్స్ ఏర్పాటుచేసి చేనేత కార్మికుల పొట్ట కొడుతున్నారన్నారు.చేనేత రిజర్వేషన్లకు విరుద్ధంగా ప్యూర్ టు ప్యూర్ చీరలు నేస్తూ, చేనేత పరిశ్రమనే చిన్నాభిన్నం చేస్తున్నారన్నారు. భారీ సబ్సిడీలతో ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి వాటిలో 200 కు పైగా జట్లుమ్స్ ఏర్పాటు చేశారన్నారు. వీటిలో రోజుకు 600 నుంచి 800 వరకు ప్యూర్ టూ ప్యూర్ చీరలు తయారు చేస్తున్నారన్నారు. అంతేకాక అక్రమార్జనకు పాల్పడుతున్నారన్నారు.నెలకు కోట్లాది రూపాయలు అక్రమంగా ఆర్జిస్తూ ధర్మవరంలో చేనేత పరిశ్రమను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఈ పవర్ లూమ్స్, జెట్ లూమ్స్ తో చేనేత మనుగడకే పెను ప్రమాదంగా తయారైందన్నారు. చర్యలు తీసుకోవాల్సిన చేనేత, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వారి ప్రలోభాలకు లొంగి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు.అవినీతికి పాల్పడిన జేఆర్ సిల్క్స్ ఫ్యాక్టరీ కి క్లీన్ చిట్ ఇచ్చినట్లు ఆరోపణలు కూడా వస్తున్నాయన్నారు. అంతేకాక ఈ ఫ్యాక్టరీలో ఉద్యోగాలకు స్థానిక చేనేతలను తీసుకోకుండా బీహార్, గుజరాత్ తదితర రాష్ట్రాలకు చెందిన కూలీలను పిలిపించుకొని పనులు చేయించు కుంటున్నారన్నారు. స్థానిక చేనేతలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆయన వాపోయారు.ఈ నేపథ్యంలో 11 రకాల చేనేత వస్త్ర ఉత్పత్తుల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయాన్ని ధర్మవరంలోనే ఏర్పాటు చేయాలని కోరారు.నేతన్న నేస్తం పథకాన్ని రు.24 వేల నుండి రు.36వేలకు పెంచాలన్నారు.సొంత మగ్గం ఉన్నవారితో పాటు, అద్దె మగ్గములో చేనేత వస్త్రాలు ఉత్పత్తి చేయు వారికి నేతన్న నేస్తం పథకాన్ని వర్తింప జేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీ ని పూర్తిగా రద్దు చేయాలన్నారు.ఆదరణ పథకాన్ని పునరుద్ధించి వృత్తి పరికరాలను సబ్సిడీతో పంపిణీ చేయాలన్నారు.చేనేత వస్త్ర ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించాలన్నారు.. అంతేకాక చేనేతలకు ప్రత్యేక బ్యాంకులను ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని కోరారు.. చేనేత రంగానికి రాష్ట్ర బడ్జెట్లో రు.1000 కోట్ల నిధులు కేటాయించాలన్నారు. చేనేత కార్మికులకు మూడు సెంట్లు స్థలము మంజూరు చేసి పక్కా ఇళ్లు,వర్క్ షెడ్ లను ప్రభుత్వమే ఉచితంగా నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ విదంగా పలు డిమాండ్ లతో చేనేత కార్మిక పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో నేతన్నలు ఈనెల 26న జేఆర్ సిల్క్ ఫ్యాక్టరీ వద్ద భారీ ధర్నా నిర్వహించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కావున చేనేత రంగ పరిరక్షణకు, నేతన్నల ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. జేఆర్ సిల్క్స్ అక్రమాలపై తగు విచారణ జరిపీ అక్రమాలు అరికట్టాలన్నారు.చేనేతల న్యాయమైన కోర్కెలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలను వెంటనే చేపట్టాలని రామకృష్ణ సీఎంను కోరారు.

## పల్లె చంద్రశేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి సెప్టెంబర్ 27 మనంన్యూస్** : ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటర్డ్ ప్రిన్సిపల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె చంద్రశేఖర్ రెడ్డికి పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతపురం వేణుగోపాల్ నగర్ లో ఉన్న రిటైర్డ్ ప్రిన్సిపల్ పల్లె చంద్ర చంద్రశేఖర్ రెడ్డి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ...పల్లె చంద్ర చంద్రశేఖర్ రెడ్డి ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలనిస్వంతపల్లెచంద్రశేఖర్‌రెడ్డికిమాజీ మంత్రి డాక్టర్ పల్లెరఘునాథ్ రెడ్డిశాలువకప్పిసన్మానించారు.అక్కడే పల్లె కుటుంబ సభ్యులతో కొద్దిసేపు సరదాగా గడిపి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు.



## మొక్కలు నాటండి... పర్యావరణాన్ని కాపాడండి



**బొమ్మనహల్ సెప్టెంబర్ 27 మనంన్యూస్ :** స్వచ్ఛతహి సేవ,స్వర్ణాంధ్ర 2047కార్యక్రమంలో భాగంగా మొక్కలు మొక్కలు నాటిన స్థానిక తహసిల్దార్ ముని వేలు,ప్రిన్సిపల్ మోహన్ కుమార్, యు ఆర్ డి దేవదాస్.అనంతరం వారు మాట్లాడుతూ స్వచ్ఛతహి, స్వర్ణాంధ్ర కార్యక్ర మంలో భాగంగా శు క్రవారంప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 50 పండ్ల మొక్కలను నాటడం జరిగిందన్నారు.ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుని,చెట్లను పెంచిపర్యావరణాన్నికాపాడుకోవాలన్నారు.వాతావరణంలో కాలుష్యం కాకు ండా జాగ్రత్తలు పాటించాలని, సుస్థిరాభి వృద్ధికి తోడ్పడాలని కోరారు. విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ స్తులు సంద ర్శించి ఈ యజ్ఞంలో పాలుపం చుకునేలా చూడాలని కోరారు. వీలైతే ఆవరణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించేలా ప్రతి ఒక్కరూ భావిం చాలని కోరారు. ఆట స్థలాన్ని ఏర్పాటు చేయడంలో విద్యా ర్థులు ఉత్సా హంగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సర్పంచ్ లాల స్వామి, అధ్యాపకులు హనుమంతునాయక్,సిసుబ్బారాయుడు,ఆదిరాముడు,శంకర్,వరలక్ష్మి, స్వప్న, పవిత్ర,భూపతి,సులోచన,శాలిని,గోవిందరెడ్డి,మాధవితదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు భరోసాగా.. ష్వింగ్ స్టెటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ



**అనంతపురం, సెప్టెంబర్ 27, మనంన్యూస్ :** అనంతపురం నగరంలోని బీఎఫ్సీ ప్లాజా మనో మినీ ఏసీ ఫంక్షన్ హాల్‌లో చెన్నై ఆధారిత జర్మన్ కంపెనీ 'ష్వింగ్ స్టెటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' ప్రపంచంలోని అతిపెద్ద యంత్రాల తయారీ కంపెనీ ఎక్స్‌సీఎంజీ దీని గురించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సేల్స్ హెడ్ మోహన్‌కుమార్, కిరణ్‌కుమార్ సౌత్ స్టేట్స్ మేనేజర్, అయ్యప్పన్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ సర్వీస్ మేనేజర్ల అధ్వర్యంలో కస్టమర్ల, ఫైనాన్షియర్ల మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌లో యంత్రాలకు సంబంధించి వారికి వివరించారు. అలాగే యంత్రాలలో అప్డేట్స్‌లను తెలిపారు.అదేవిధంగాఫైనాన్షియర్లకుకంపెనీ వారు యొక్క ఆఫర్లను తెలిపారు. అదేవిధంగా యంత్రాల పనితీరుపై వాటి యొక్క సర్వీసులపై వినియోగదారులకు అడిగి మరీ తెలుసుకొని వాటిని పునరుద్ధరిస్తామని మేనేజర్లు తెలిపారు. ఈ యొక్క మీటింగ్‌కు హాజరైన వారందరికీ ఆతిథ్యం అందించి చిరు కానుకలను అందజేశారు. అదేవిధంగా ఒక కొత్త యంత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సేల్స్, సర్వీస్ టీం అలాగే యంత్రాల యజమానులు ఫైనాన్షియర్లు పాల్గొన్నారు.

